
సకల జనుల
సౌభాగ్య
తెలంగాణ
మేనిఫెస్టో
2023


# సకల జనుల సౌభాగ్య తెలంగాణ

## భారతీయ జనతాపార్టీ - తెలంగాణ మేనిఫెస్టో

### తెలంగాణను ప్రగతి పథంలో నడిపేందుకు దశ(10) అంశాల కార్యాచరణ

### 1. ప్రజలందరికీ సుపరిపాలన.. సమర్థవంతమైన పాలనపై దృష్టి

- **అవినీతిని ఉక్కుపాదంతో అణచివేయడంతోపాటుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ఆలోచనలకు అనుగుణంగా 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదంతో సుపరిపాలన అందిస్తాం.**
- **ద్రవ్యోల్బణం తగ్గించడంతోపాటు సామాన్య మానవులకు ఊరట కల్గించేందుకు.. ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్‌ను తగ్గించడం ద్వారా పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గిస్తాం.**
- **ధరణి వ్యవస్థ స్థానంలో పారదర్శకమైన 'మీభూమి'వ్యవస్థను తీసుకొస్తాం**
- **కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక నోడల్ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేస్తాం.**
- **తెలంగాణ గల్ఫ్ నివాసితుల సంక్షేమం కోసం ప్రత్యేక నోడల్ విభాగాన్ని ఏర్పాటుచేస్తాం.**
- **ఉద్యోగస్తులు, పింఛనర్లకు ప్రతినెలా 1వ తేదీనే వేతనాలు ఇచ్చేలా చూస్తాం.**
- **బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన కుంభకోణాలన్నింటిపై విచారణ కమిటీని ఏర్పాటుచేస్తాం. దోషులను న్యాయస్థానం ముందు నిలబెడతాం.**



## 2. వెనుకబడిన వర్గాల సాధికారత - అందరికీ చట్టం సమానంగా వర్తింపు

- రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను నెరవేరుస్తూ, అందరికీ సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తాం. బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిని చేస్తాం.
- రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా.. మత ప్రతిపాదికన ఇచ్చిన రిజర్వేషన్లను తొలగించి వాటిని బీసీ, ఎస్సీలు, ఎస్టీలకు అందజేస్తాం.
- వివిధ చట్టాలను ఏకీకృతం, సమన్వయం చేసి ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను రూపొందించే కమిటీని ఏర్పాటుచేస్తాం.
- ఎస్సీల్లోని అత్యంత వెనుకబడిన వర్గాలకు సాధికారతను కల్పించేలా ఎస్సీ ఉపవర్గీకరణను వేగవంతం చేయడంలో మావంతు సహకారాన్ని అందిస్తాం.

## 3. కూడు-గూడు: ఆహార, నివాస భద్రత

- రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా కొత్త ఇళ్ల నిర్మాణం. తద్వారా అందరికీ ఇల్లు ఉండేలా చూస్తాం.
- అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు అందజేస్తాం
- అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం. సమయానుగుణంగా కొత్త కార్డులు ఇస్తుంటాం
- ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా.. నాణ్యమైన రేషన్‌ను ప్రజలకు అందించే పారదర్శక వ్యవస్థను తీసుకొస్తాం. తద్వారా ఆహార ధాన్యాల అక్రమ రవాణాను నివారిస్తాం.

## 4. రైతే రాజు - అన్నదాతకు అండలం

- రాష్ట్రంలోని రైతుల ఎరువుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎరువుల సబ్సిడీ (ఎకరానికి రూ.18వేలు)తోపాటుగా.. చిన్న, సన్నకారు రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూ.2,500 ఇన్‌పుట్ అసిస్టెన్స్ అందిస్తాం.
- ప్రధానమంత్రి పంటబీమా పథకం ద్వారా రైతులకు ఉచిత పంటబీమాను అందిస్తాం.
- వరికి రూ.3100 మద్దతు ధరను కల్పిస్తాం. పసుపు కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటుచేస్తాం
- ఆసక్తి గల రైతులకు దేశీ ఆవులను ఉచితంగా అందజేస్తాం.
- ప్రధానమంత్రి ప్రకటించిన జాతీయ పసుపుబోర్డు నిర్ణయానికి అనుగుణంగా నిజామాబాద్ టర్మరిక్ సిటీని డెవలప్ చేస్తాము.

## 5. నారీశక్తి - మహిళల నేతృత్వంలో అభివృద్ధి

- డిగ్రీకాలేజీలు, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు
- ఆడబిడ్డ భరోసా (నవజాత బాలిక): ఆడబిడ్డ భరోసా పేరుతో.. నవజాత బాలికపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తాం. ఆ బాలిక 21 ఏళ్లు వచ్చిన తర్వాత రూ.2లక్షలు పొందవచ్చు.
- ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాం
- స్వయం సహాయక బృందాలకు నామమాత్రపు 1% వడ్డీకే రుణాలు
- మహిళా రైతులకు మద్దతు, సహకారం అందించేందుకు మహిళ రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా పంట ఉత్పత్తి అయిన దగ్గర్నుంచి వినియోగించేవరకు వారి ఉత్పత్తుల విలువను పెంచేందుకు సహకారం అందిస్తాం.
- ఇళ్లలో పనిచేసే మహిళలకు మద్దలు, నైపుణ్య శిక్షణ, సామాజిక భద్రత అందించేందుకు డొమెస్టిక్ వర్కర్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తాం.
- మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.

## 6. యువశక్తి - ఉపాధి

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) తరహాలో.. గ్రూప్-1, గ్రూప్-2 సహా.. TSPSC రిక్రూట్‌మెంట్ పరీక్షలను 6 నెలలకోసారి పారదర్శకంగా నిర్వహిస్తాం.
- EWS కోటాతో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను 6 నెలల్లో భర్తీ చేస్తాం.

## 7. విద్యాశ్రీ - నాణ్యమైన విద్య

- విద్యార్థులు, అధ్యాపకులకు మార్గదర్శకత్వం కోసం ప్రతి మండలంలో నోడల్‌స్కూల్స్ ఏర్పాటు.
- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మెరుగైన వసతుల కల్పన
- అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల విధానంపై పర్యవేక్షణ
- బడ్జెట్ ప్రయివేట్ పాఠశాలలకు ఆస్తిపన్ను, విద్యుత్, నీటి బిల్లుల కమర్షియల్ బిల్లునుంచి మినహాయింపు

## 8. వైద్యశ్రీ - నాణ్యమైన వైద్యసంరక్షణ

- అర్హత కలిగిన కుటుంబాలకు.. ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ ఏడాదికి రూ.10 లక్షల ఉచిత ఆరోగ్య కవరేజీ.
- జిల్లాస్థాయిలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులకు ప్రోత్సాహం
- ఆర్థికంగా వెనుకబాటుకు గురైన కుటుంబాలకు ఏడాదికోసారి ఉచిత వైద్య పరీక్షలు.
- కార్పొరేట్ ఆసుపత్రులు ఇష్టారీతిన వసూలు చేయకుండా పారదర్శక వ్యవస్థ
- గుండెపోటు సంభవించినపుడు.. గోల్డెన్ అవర్ సమయంలో ప్రాణాలు రక్షించేందుకు వీలుగా.. పోలీసులు, హోంగార్డులు, కాలేజీ విద్యార్థులు, ఇతర వాలంటీర్లకు కార్డియో పల్మనరీ రిససిటేషన్ (CPR) శిక్షణ

## 9. సంపూర్ణ వికాసం - పరిశ్రమలు, మౌలికవసతులు & ఇతర సౌకర్యాలు

- తెలంగాణలో హైవేలు, ఇన్లోవేలు, రైల్వేలు, ఎయిర్‌వేల అభివృద్ధికి HIRA మోడల్‌పై దృష్టి
- ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పారిశ్రామిక కారిడార్ల పనులను వేగవంతం చేయడంతోపాటుగా కొత్తగా హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్ ప్రారంభానికి చొరవ
- నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ
- రైతులకు లబ్ధి చేకూర్చేలా.. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర సమీక్ష
- కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా హక్కును పొందేందుకు KWDT-II ముందు రాష్ట్రం తరపు వాదనలు సమర్థవంతంగా వినిపిస్తాం.
- అసంపూర్తిగా ఉన్న కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్‌తో పాటుగా, కృష్ణానదిపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడం. కృష్ణానదిపై కొత్త ప్రాజెక్టుల నిర్మాణం.
- సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను రీయింబర్స్‌మెంట్
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న.. రవాణా, పారిశుధ్యం, ముంపు, రోడ్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ తదితర సమస్యలకు పరిష్కారం, సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

## 10. వారసత్వం, సంస్కృతి & చరిత్ర

- సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహణ. హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో నాటితరం చేసిన పోరాటాలకు, త్యాగాలకు తగిన గుర్తింపు లభించేలా స్మారక చిహ్నం, మ్యూజియం నిర్మాణం.
- బైరాన్‌పల్లి, పరకాల ఊచకోతను స్మరించుకుంటూ.. ఆగస్టు 27న 'రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం'గా నిర్వహణ.
- సమ్మక్క-సారమ్మ మేడారం జాతర జాతీయస్థాయిలో నిర్వహణ
- వయోవృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్ర
- ఉమ్మడి పౌరస్మృతికోసం కమిటీ ఏర్పాటు.

# 1. అందరికీ సుపరిపాలన - సమర్థవంతమైన పాలనపై దృష్టి

## *1.1 అవినీతిపై కఠిన వైఖరి*

**విచారణ కమిషన్:** అభివృద్ధి పేరుతో అంచనాలను విపరీతంగా పెంచి, భారీగా వ్యయం చేసిన పలు ప్రాజెక్టులపై దర్యాప్తు చేసేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీని ఏర్పాటు చేసి, దర్యాప్తు జరిపిస్తాం. అభివృద్ధి పేరుతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం ప్రచురిస్తాం. అన్ని అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి, దోపిడీలో భాగమైన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం.

**పరిశీలన వ్యవస్థ:** గత పదేళ్లలో చోటుచేసుకున్న అక్రమ భూకేటాయింపులు, దేవాలయ భూముల ఆక్రమణలు, వేలం పాటలపై ప్రత్యేక యంత్రాగాన్ని ఏర్పాటు చేసి, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతాం.

**నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్:** నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌లో టోల్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (TOT) బిడ్డింగ్ ప్రక్రియపై దర్యాప్తు చేస్తాం. బిడ్ కేటాయింపును పునఃసమీక్షిస్తాం.

**ధరణి రద్దుచేస్తాం:** రైతుల భూములు కబ్జా చేసేలా.. వ్యవస్థీకృత భూ-మాఫియాకు అనుకూలంగా ఉన్న ధరణి విధానాన్ని రద్దు చేస్తాం. అందరితో సంప్రదించి పారదర్శకమైన వ్యవస్థ 'మీ భూమి'ని ప్రవేశపెడతాం.

**అవినీతి ఫిర్యాదులకు మల్టీ-చానల్ సిస్టమ్:** అవినీతిపై ఫిర్యాదులను రికార్డ్ చేయడానికి మల్టీ-ఛానల్ సిస్టమ్‌ను (ఇంటర్నెట్, హెల్ప్-లైన్, ఫిజికల్ లొకేషన్‌లు) ఏర్పాటు చేస్తాం. నిర్ణీత గడువులోగా దర్యాప్తు బృందాన్ని, లీగల్ బృందాన్ని నియమించేలా చూస్తాం.

## 1.2 సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు

**నోడల్ మంత్రిత్వ శాఖ:** కేంద్ర ప్రభుత్వ, కేంద్ర ప్రాయోజిత పథకాలన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక నోడల్ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేస్తాం.

**కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు: అధికారంలోకి రాగానే తక్షణమే అమలుచేసే కేంద్ర ప్రభుత్వ పథకాలు..**

- **పీఎం ఆవాస్ యోజన (గ్రామీణ, పట్టణ)**
- **పీఎం స్వనిధి**
- **ముద్ర యోజన**
- **పీఎం విశ్వకర్మ యోజన**
- **పీఎం మత్స్య సంపద యోజన**
- **పీఎం జన ఆరోగ్య యోజన**
- **పీఎం ఫసల్ బీమా యోజన**

**ప్రాజెక్టుల మూలధన వ్యయ ప్రాధాన్యత: మౌలికవసతుల ప్రాజెక్టులు, హైవేలు, రైల్వేల ప్రాజెక్టులు, మెగా టెక్స్‌టైల్ పార్క్స్, పీఎం గతిశక్తి వంటి భారీ ప్రాజెక్టుల ప్రాధాన్యతను నిర్ణయించడం**

## 1.3 ఉద్యోగుల సంక్షేమం, పెన్షన్లు

**పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) అమలు చేస్తాం. క్రమం తప్పకుండా ప్రతి 5 ఏళ్లకోసారి పీఆర్సీ రివిజన్ లను ప్రకటిస్తాం. డీఏలు, మధ్యంతర భృతి (ఐఆర్) ఆలస్యం లేకుండా ఇస్తాం.**

**సకాలంలో వేతనాలు: ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందేలా చూస్తాం. ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ చేస్తాం.**

**ఈహెచ్ఎస్ కార్డుల చెల్లుబాటు: బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు తీరని ద్రోహం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో మెడికల్ బిల్లులు, ఖర్చులు రీయింబర్స్ చేయకపోవడంతో అనేక ఆసుపత్రులు హెల్త్ కార్డులను ఆమోదించడం లేదు. ఉద్యోగులకు లబ్ధి చేకూరేలా వ్యవస్థలో మార్పులు చేస్తాం.**

**జోనల్ బదిలీల వ్యవస్థ: పదోన్నతులు, బదిలీలు సక్రమంగా జరిగేలా చూస్తాం. వాటాదారులందరితో సంప్రదింపులు జరిపి జీవో 317 అమలును పున:సమీక్షిస్తాం.**

**కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు:** కాంట్రాక్టు టీచర్లు, ఆశా&ఏఎన్ఎం వర్కర్లు, ఆరోగ్య శ్రీ వర్కర్లు, హోంగార్డులు, ఇందిరా క్రాంతి పథకం (ఐకేపీ) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదికపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటాం

**ఒకటో తేదీన పింఛను చెల్లింపులు:** ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛను జమ అయ్యేలా చూస్తాం.

## 1.4 విదేశీ, గల్ఫ్ తెలుగు నివాసితుల సంక్షేమం

**విదేశీ, గల్ఫ్ నివాసితుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ/విభాగంః:** ప్రవాస తెలుగు వారి సంక్షేమం కోసం కొత్త మంత్రిత్వశాఖ/ విభాగాన్ని ఏర్పాటు చేస్తాం.

**గల్ఫ్ దేశాల్లో తెలంగాణ భవన్‌ల ఏర్పాటు:** అధికారంలోకి వచ్చాక తెలుగు ప్రజల సంక్షేమం కోసం గల్ఫ్ దేశాల్లో తెలంగాణ భవన్‌ల ఏర్పాటును పరిశీలిస్తాం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతాం.

**టెలి కన్సల్టేషన్ ద్వారా వైద్య సహాయం:** గల్ఫ్ నివాసితులు.. వైద్య సలహాలను ఉచితంగా పొందేందుకు 'ఈ-సంజీవని' ద్వారా టెలి-కన్సల్టేషన్‌ను ప్రారంభిస్తాం.

## 1.5 సమగ్ర పాలన

**తెలంగాణలో పెట్రోల్ ధరలు, డీజిల్ ధరల తగ్గింపు:** ద్రవ్యోల్బణం తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించేందుకు పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తాం. దీని ద్వారా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎక్కువ పెట్రోల్ ధరలు తెలంగాణలోనే ఉన్నాయి. వీటిని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్న ధరలకు తీసుకొస్తాం.

**రాష్ట్ర రాజధాని ప్రాంతం (స్టేట్ కేపిటల్ రీజియన్):** నేషనల్ కేపిటల్ రీజియన్ (NCR) తరహాలో.. స్టేట్ కేపిటల్ రీజియన్ ప్రాంతాన్ని ఏర్పాటుచేసి.. హైదరాబాద్ శివార్లలోనూ సమగ్రాభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటాం.

**పంచాయతీల బిల్లులు:** ప్రభుత్వంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 13వేల గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను చెల్లిస్తాం.

**వెనుకబడిన మండలాలకోసం:** 100 అత్యంత వెనుకబడిన మండలాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాం.

**సీఎం డ్యాష్‌బోర్డ్:** ఇంతవరకు ఎప్పుడూ లేనట్లుగా గ్రామీణ స్థాయి వరకు జరిగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, విధానాల అమలును ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్లో తెలుసుకునేలా సీఎం డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు.



## 2. అణగారినవర్గాల సశక్తీకరణ - అందరికీ చట్టం సమానంగా వర్తింపు

### *2.1 సమ్మిళిత అభివృద్ధి*

**తెలంగాణకు మొదటి బీసీ ముఖ్యమంత్రి:** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా, సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కల్పించేందుకు.. బీసీలకు చెందిన ముఖ్యమంత్రి నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.

**మత ఆధారిత రిజర్వేషన్ల రద్దు:** రాజ్యాంగ విరుద్ధమైన మతపరమైన రిజర్వేషన్లను తొలగించి.. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ప్రయోజనం అందిస్తాం.

**ప్రత్యేక బీసీ అభివృద్ధి నిధి:** తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం..

- రాష్ట్ర బీసీ కమిషన్‌లకు తగిన చట్టబద్ధమైన మద్దతు ఇస్తాం.
- అటల్ పెన్షన్ యోజన లాగే.. పీఎం విశ్వకర్మ యోజనలో నమోదు చేసుకున్న చేతివృత్తుల వారికి పింఛన్లు ఇస్తాం.
- ఉత్పత్తి కార్యకలాపాలు, శ్రమ ఎక్కువగా ఉండే పనులు చేసే 'ఉత్పత్తి కులాల'కు ESI సదుపాయాన్ని విస్తరిస్తాం.
- తెలంగాణలో నైపుణ్య శిక్షణ, ఆర్థిక సహాయం అందించేలా ఎంబీసీ కార్పొరేషన్లను పటిష్టపరుస్తాం.
- మరిన్ని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు బీసీ సీసీఐ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ఏర్పాటుకు మద్దతిస్తాం.

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన:** పీఎం విశ్వకర్మ యోజనను సమర్థవంతంగా అమలు చేస్తాం. వడ్రంగులు, మేరు (బట్టలు కుట్టే), కుమ్మరులు, మేస్త్రీలు, నాయి బ్రాహ్మణులు, చాకలివారు తదితరులకు మాత్రమే పరిమితం కాకుండా మొత్తం 18 వృత్తిపరమైన వ్యాపారాలు చేసేవారికి దీన్ని వర్తింపజేస్తాం.

**మ్యారేజ్ ఫంక్షన్ హాల్స్:** ప్రతి మండలంలో మ్యారేజ్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తాం. వీటిని ప్రొఫెషనల్ గా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం.

**తక్కువ జనాభా కలిగిన వర్గాల సంక్షేమం:** తక్కువ జనాభా కారణంగా నిర్లక్ష్యానికి గురైన చెంచుల వంటి బలహీన, గిరిజన సమూహాల నుండి వరకు అనేక కులాలు, సూక్ష్మ సమూహాల ఆకాంక్షలను పరిరక్షిస్తాం. తక్కువ జనాభా ఉన్న ఆర్యవైశ్యుల వంటి వర్గాల సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకుంటాం.

## 2.2 ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల అభివృద్ధి

**ఎస్టీ రిజర్వేషన్ల పెంపు:** తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు అందించిన రిజర్వేషన్‌లను పునఃపరిశీలించి, గిరిజన వర్గాల రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచేలా చూస్తాం.

**ఎస్సీల ఉప వర్గీకరణ:** ఎస్సీలలో అత్యంత వెనుకబడిన వారికి సాధికారత కల్పించేందుకు ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించేందుకు తెలంగాణలోని బీజేపీ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తుంది.

**సఫాయి కర్మచారులకు అండగా..:** ఇండోర్ తరహాలో పారిశుధ్య కార్మికులను వేస్ట్ మేనేజ్‌మెంట్ లో సహ-యజమానులుగా గుర్తింపు.

**ప్రభుత్వంలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ:** వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి వాటిని భర్తీచేస్తాం.

## 2.3 నిర్దిష్ట వర్గాలకు సామాజిక సంక్షేమం

**బీడీ కార్మికుల సంక్షేమం:** బీడీ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తాం.

**గిగ్ వర్కర్స్ సంక్షేమం:** తెలంగాణలోని 5 లక్షలమంది గిగ్ వర్కర్స్ (ఉబర్, స్విగ్గీ, జొమాటో వంటి యాప్స్ ద్వారా సేవలందించే) సాధికారత కల్పించేందుకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేస్తాం. వీరికి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరుస్తాం.

**వలస కార్మికుల సంక్షేమం:** తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లే కార్మికులు ఎదుర్కునే సమస్యల పరిష్కారం కోసం 'వలస కార్మికుల సంక్షేమ బోర్డు' ఏర్పాటుచేస్తాం. వలసకార్మికుల కుటుంబాల్లోని మహిళలు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు లక్ష రూపాయల వరకు రుణాలను అందజేస్తాం.

**లాయర్ల సంక్షేమం:** న్యాయవాదులపై దాడులను నిరోధించడానికి 'లాయర్ల రక్షణ చట్టాన్ని' తీసుకొచ్చి, న్యాయవాదుల సంక్షేమానికి భరోసా కల్పిస్తాం. తెలంగాణ అడ్వకేట్స్ ట్రస్ట్‌కు ఇచ్చిన రూ.100 కోట్ల నిధిని బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు బదిలీ చేస్తాం. దీనికి అదనంగా మరో రూ.200 కోట్లను జోడించి రూ.300 కోట్ల కార్పస్‌ను ఏర్పాటుచేస్తాం.

## 2.4 సింగరేణి ఉద్యోగుల సంక్షేమం

**సింగరేణి కాలరీస్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు:** సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాతో సమానంగా వేతనాలు పెంచుతాం.

**సింగరేణిని దేశంలోనే అగ్రగామి పీఎస్‌యూగా మార్చడం:** బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న వేలం ప్రక్రియలో పాల్గొనడం ద్వారా తెలంగాణతో పాటుగా.. ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాకులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక చొరవతీసుకుంటాం.

**సింగరేణి ఉద్యోగుల ఆదాయపన్ను రీయింబర్స్‌మెంట్:** బీజేపీ అధికారంలోకి రాగానే.. సింగరేణి ఉద్యోగుల ఆదాయపన్నును రీయింబర్స్ చేస్తాం.

## 2.5 సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల సంక్షేమం

**వయో ఆశ్రమాలు:** మౌలిక సదుపాయాలు, నడక స్థలాలు, గ్రీన్ కవర్, పార్కులు, 24/7 వైద్య సదుపాయాలతో వయో ఆశ్రమాలను (వృద్ధాశ్రమాలు) నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వ పథకం 'అటల్ వయో అభ్యుదయ్ యోజన'ను సద్వినియోగం చేసుకుంటాం.

**రామ మందిరం, కాశీ యాత్ర:** హిందువుల 550 ఏళ్లనాటి సుదీర్ఘ స్వప్నం సాకారమై.. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తవుతుండటం, 240 ఏళ్ల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయం పునరుద్ధరణ జరిగిన సందర్భంగా.. వయోవృద్ధులకు ఉచిత

రామ మందిర దర్శనం, విశ్వనాథ దర్శనం కోసం ఉచితంగా అయోధ్య, కాశీ యాత్రలు నిర్వహిస్తాం.

**దివ్యాంగులకు ప్రత్యేక సహాయం:** దివ్యాంగులకు స్వయం ఉపాధిని కల్పించేందుకు రూ.25 లక్షల వరకు తాకట్టులేని రుణాలను తక్కువ వడ్డీకే అందిస్తాం.

## 2.6 శాంతిభద్రతలు

భాగ్యనగరం మతఛాందస శక్తులకు, అక్రమ వలసలకు కేంద్రంగా మారింది. దేశంలో బయటపడుతున్న ఉగ్రవాద కార్యకలాపాలకు మూలాలు మన హైదరాబాద్‌లో వెలుగు చూస్తున్నాయి. అందుకే ఉగ్రవాదాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు బీజేపీ ఈ క్రింది హామీలను ఇస్తుంది:

**రోహింగ్యాలు, అక్రమ వలసదారుల బహిష్కరణ:** రోహింగ్యాలు, ఇతర అక్రమ వలసదారులందరినీ యుద్ధప్రాతిపదికన బహిష్కరిస్తాం. ఆధార్ కార్డ్‌లు, పాస్‌పోర్ట్‌లు పొందే ప్రక్రియలో లోటుపాట్లను సవరిస్తాం, తద్వారా వీటి దుర్వినియోగాన్ని అడ్డుకుంటాం.

**యాంటీ-రాడికలైజేషన్ సెల్:** ఉగ్రవాద సంస్థల కోసం పనిచేసే, భారత వ్యతిరేక శక్తుల స్లీపర్ సెల్‌లను గుర్తించి, తుదముట్టించేందుకు యాంటీ-రాడికలైజేషన్ సెల్‌ను ఏర్పాటు చేస్తాం.

- ఇందులో భాగంగా.. ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందిని.. సున్నితమైన, ఉగ్రఘటనలను గుర్తించిన పోలీస్ స్టేషన్లలో నియమిస్తాం.
- ఇలాంటి ఘటనలు తలెత్తకుండా సమాజ భాగస్వామ్యంతో చైతన్య కార్యక్రమాలను చేపడతాం. 24 గంటల మానిటరింగ్ చేస్తాం.

**ఉమ్మడి పౌరస్మృతి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యునిఫామ్ సివిల్ కోడ్ అమలు చేయడానికి అవసరమైన రోడ్ మ్యాప్ రూపొందించేందుకు ఉమ్మడి పౌరస్మృతి కమిటీని ఏర్పాటు చేస్తాం. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటుచేయబోయే ఈ ఉమ్మడి పౌర స్మృతి (UCC) కమిటీ.. తెలంగాణ ప్రజలతో నిరంతరం చర్చలు జరుపుతూ.. వివాహం, విడాకులు, ఆస్తి హక్కులు, వారసత్వ హక్కులు, దత్తత

తీసుకోవడం, సంరక్షణ మొదలైన అంశాలకు సంబంధించి ప్రస్తుత చట్టాల్లో ఏమైనా మార్పులు అవసరమైతే దానికి సంబంధించిన ముసాయిదాలను (డ్రాఫ్ట్) తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు బహుభార్యత్వం, బహుభర్తృత్వం నిషేధిస్తూ చట్టం తీసుకొస్తాం.

**ప్రలోభాలు:** బీజేపీ అధికారం చేపట్టాక గ్రామాలు, నగరాలలో పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి పెరుగుతున్న ప్రేమపేరుతో జరుగుతున్న ప్రలోభాల (గ్రూమింగ్) ఘటనలను నియంత్రిస్తాం. ఇలాంటి ప్రలోభాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తాం.



## 3. కూడు - గూడు : ఆహార మరియు నివాస భద్రత

### *3.1 ప్రజా పంపిణీ వ్యవస్థ*

**రేషన్ కార్డుల జారీ:** అర్హులైన కుటుంబాలందరికీ కొత్త రేషన్‌కార్డులు అందజేస్తాం. 3నెలలకు ఒకసారి కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తాం. ఏ సమయంలోనైనా ఆన్‌లైన్‌లో లేదా రేషన్ దుకాణాలలో నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తాం.

**నాణ్యమైన రేషన్:** రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డకట్ట వేస్తూ.. పారదర్శకమైన వ్యవస్థతో రేషన్ షాపులలో నాణ్యమైన సరుకులు అందేలా చూస్తాం.

### 3.2 ఇళ్ళు

**పేదలందరికీ ఇండ్లు:** అధికారంలోకి రాగానే.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేటాయించిన నిధులను ఉపయోగించుకుని నిరాశ్రయులు, నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రస్తుత ప్రభుత్వం 'పీఎం ఆవాస్-గ్రామీణం' పథకాన్ని వినియోగించుకోలేదు. బీజేపీ అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లోనూ 'పీఎం ఆవాస్'ను అమలుచేస్తాం.

**పేదలకు ఇళ్లపట్టాలు:** గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ

**ఇంటి నిర్మాణానికి తోడ్పాటు:** సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తాం.



# 4. రైతే రాజు - అన్నదాతకు అందలం

## *4.1 రైతు సంక్షేమం*

**రైతులకు ఉచిత ఎరువులు:** అంతర్జాతీయంగా ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ నరేంద్రమోదీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ రూపంలో ఎకరాకు రూ.18,000 చొప్పున ప్రయోజనం చేకూరుస్తోంది. కేంద్రం ఇస్తున్న సబ్సిడీల కారణంగా.. రైతులు ఏడాదికి ఒక ఎకరానికి ఎరువులకోసం నామమాత్రంగా రూ.4వేలు మాత్రమే చెల్లిస్తున్నారు (యూరియా బస్తాకు రూ.267, DAP బస్తాకు రూ.1,311).

రాష్ట్రంలోని రైతుల ఎరువుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎరువుల సబ్సిడీ (ఎకరానికి రూ.18వేలు)తోపాటుగా.. చిన్న, సన్నకారు రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూ.2,500 ఇన్‌పుట్ అసిస్టెన్స్ అందిస్తాం.

వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. కౌలు రైతులకు దీని ద్వారా ఎక్కువ లబ్ధి చేకూరనుంది.

**పంట బీమా:** రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేస్తాం. ఇంకా ఫసల్ బీమా యోజన కింద రైతులకు ప్రీమియం కూడా చెల్లిస్తాం. అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయినప్పుడు ఈ బీమా ద్వారా రైతులకు మేలు కలుగుతుంది. ముఖ్యంగా అధిక వర్షాలు, లోటు వర్షపాతం, ప్రతికూల వాతావరణం వల్ల పంట నష్టం జరిగినప్పుడు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు రూ.15,000కు తక్కువ కాకుండా బాధిత రైతులకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది.

**మద్దతు ధరపై బోనస్:** వరి రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు రూ.3,100 కనీస మద్దతు ధర ఇస్తాం.

ప్రధానమంత్రి ఎజెండాకు అనుగుణంగా చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు తదితర చిరుధాన్యాలకు కనీస మద్దతు ధరపై సముచితంగా బోనస్ ఇస్తాం.

**మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్:** మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ స్థాపించి.. పసుపు రైతులకు న్యాయం చేస్తాం.

**రైతులకు మార్కెట్ అవకాశాలు:** వచ్చే ఐదేళ్లలో 1,000 కొత్త FPOలను ఏర్పాటు చేస్తాం. దీనివల్ల రైతులకు మార్కెట్ అవకాశాలు పెరుగుతాయి, రైతుల్లో పోటీతత్వం పెరుగుతుంది.

**యాంత్రీకరణకు మద్దతు:** బిందు సేద్యం వ్యవస్థలు, ఇంప్లాంట్లు, ట్రాక్టర్ల కొనుగోలుపై హార్టికల్చర్ రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తాం.

**విత్తన బ్యాంకులు:** సాంప్రదాయ వరి, చిరుధాన్యాలను ప్రోత్సహించడానికి, సేంద్రీయ రైతులకు సబ్సిడీ ధరలకు విత్తనాలను పంపిణీ చేయడానికి 'సాంప్రదాయ విత్తన బ్యాంకులు' స్థాపిస్తాం.

**వ్యవసాయ ఉత్పత్తుల సప్లయ్ చైన్స్:** వ్యవసాయ మార్కెట్ యార్డులు, శీతల గిడ్డంగులు, వరి గిడ్డంగులు, పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ కేంద్రాలు, మాంసం (గొర్రెలు మరియు మేకలు) ప్రాసెసింగ్ కేంద్రాలు, సార్టింగ్ & గ్రేడింగ్ యూనిట్లు, ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు మొదలైన వాటికోసం అగ్రికల్చరల్ సప్లయ్ చైన్‌లను అభివృద్ధి చేస్తాం.

**కోల్డ్ స్టోరేజీలు, గోడౌన్లు:** స్థానిక వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా గోడౌన్లు, శీతల గిడ్డంగులను నిర్మిస్తాం. గ్రామ సమూహాలను ఏర్పాటు చేసి, రైతు సమూహాలకు వాటి నిర్వహణ అప్పగిస్తాం.

**సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ విధానం:** ప్రత్యేకించి ఉద్యానవన, కూరగాయలు, సుగంధ ద్రవ్యాల రంగాలలో రాష్ట్ర అవసరాలు, అనుకూలతలు బేరీజు వేసుకొని సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం కోసం ప్రత్యేక విధానం ప్రవేశపెడతాం. సేంద్రీయ ఉత్పత్తులకు లాభదాయక మార్కెట్ ధరలను నిర్ధారించడానికి నిర్దిష్ట తెలంగాణ బ్రాండెడ్ ఆర్గానిక్ దుకాణాలు/కేంద్రాలు స్థాపిస్తాం.

**రైతు సమృద్ధి కేంద్రాలు:** పీఎం-కిసాన్ సమృద్ధి కేంద్రాల్లాగే.. ప్రతి గ్రామపంచాయతీలో రైతు సమృద్ధి కేంద్రాలను ఏర్పాటుచేస్తాం. ఇది రైతుల అవసరాలు, సందేహాలను తీర్చే 'వన్ స్టాప్ సెంటర్'గా ఉపయోగపడుతుంది.

**రైతులకు అవసరమైన సలహాలు, సేవల కోసం:** వ్యవసాయంలో సాంకేతిక అంతరాన్ని తగ్గించేందుకు.. రైతులకు అవసరమైన సలహాలు, సేవలందించేందుకు ఖాళీగా ఉన్న 800 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తాం.

**శ్రీ అన్న ప్రాసెసింగ్ సెంటర్లు, ఔట్‌లెట్లు:** చిరుధాన్యాల ఎగుమతిని 2028 నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో 4 (ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి, ఆసిఫాబాద్‌ల్లో) శ్రీ అన్న ప్రాసెసింగ్ సెంటర్లు స్థాపిస్తాం.

చిరుధాన్యాలను, వీటి ఆధారిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని ప్రధాన పట్టణాల్లో 50 'శ్రీ అన్న ఔట్‌లెట్లు' ఏర్పాటుచేస్తాం.

**సంప్రదాయ పానీయాలకు ప్రోత్సాహం:** చిరుధాన్యాలు, రాగితో చేసిన అంబలి వంటి తెలంగాణ సంప్రదాయ పానీయాలను ప్రోత్సహిస్తాం.

**పత్తి రైతులకు ప్రోత్సాహం:** పత్తి ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు.. కొత్త జిన్నింగ్ మిల్స్ ఏర్పాటును ప్రోత్సహిస్తాం. ఇందుకోసం సబ్సిడీతో కూడిన రుణాలు అందిస్తాం.

పత్తి పంటకు సోకే తెగుళ్లనుంచి రైతులకు ఉపశమనం కల్పించేందుకు 'కాటన్ పింక్ బాల్‌వామ్ మేనేజ్‌మెంట్' మిషన్‌ను ప్రారంభిస్తాం.

**తెలంగాణలో తొలి పసుపు నగరం:** ఇటీవల ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ ప్రకటించిన జాతీయ పసుపుబోర్డు ఏర్పాటు నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. నిజామాబాద్ టర్మరిక్ సిటీని అభివృద్ధి చేస్తాం. అత్యాధునిక ప్రాసెసింగ్ సెంటర్లు, ఎగుమతులను ప్రోత్సహించే కేంద్రాల ఏర్పాటు ద్వారా.. నిజామాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద టర్మరిక్ వాల్యూ చైన్ క్లస్టర్‌గా అభివృద్ధి చేస్తాం. ఆర్మూర్ రకం పసుపుకున జీఐ ట్యాగ్ కోసం కృషిచేస్తాం.

**ప్రాసెసింగ్ సెంటర్లు, క్లస్టర్లు, ఫుడ్ పార్క్‌ల ఏర్పాటు**

**ఆయిల్‌పామ్:** ఆయిల్ పామ్ పెంపకం జోన్లను గుర్తించి ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేటల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేస్తాం.

**మిరప:** మిరప ఎగుమతులను ప్రోత్సహించేందుకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మిరప స్టోరేజీ, ప్రాసెసింగ్ కేంద్రాలను ఏర్పాటుచేస్తాం.

**చటపటా చిల్లీగా పేరొందిన వరంగల్ తేజ మిరపకు జీఐ ట్యాగ్ కోసం కృషిచేస్తాం.**
**వరంగల్‌లో మిరప మెగా ఫుడ్ పార్కు, ఆదిలాబాద్‌లో సోయాబీన్ ఫుడ్ పార్కు, రంగారెడ్డి జిల్లాలో పళ్లు, కూరగాయల ఫుడ్ పార్క్‌ను ఏర్పాటుచేస్తాం.**
**మామిడి: తెలంగాణలో 3 మామిడి ఫుడ్ చైన్ క్లస్టర్స్ (నాగర్‌కర్నూల్, ఖమ్మం, జగిత్యాలల్లో ) ఏర్పాటు చేస్తాం.**
**అందుబాటు ధరల్లో వ్యవసాయ ఉత్పత్తుల రవాణా: ప్రత్యేక ఫీడర్ బస్సులు, రైతు వాహనాల ద్వారా ప్రతి గ్రామ పంచాయతీ నుంచి స్థానిక పట్టణ మార్కెట్ వరకు అందుబాటు ధరల్లో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రోత్సహాన్ని అందిస్తాం.**
**మిషన్ బతుకమ్మ: తెలంగాణలో పూల పెంపకాన్ని రెట్టింపు చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు 'మిషన్ బతుకమ్మ'ను ప్రారంభిస్తాం.**
**రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పూల ప్రాసెసింగ్ సెంటర్లను స్థాపించడం ద్వారా పూల ఆధారిత ఉత్పత్తుల మార్కెట్ సామర్థ్యాన్ని సద్వినియోగపరుచుకుంటాం.**
**పోడు రైతుల సంక్షేమం: పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తాం. పోడు రైతులకు పట్టాలు అందజేస్తాం.**

### *4.2 పశుసంవర్ధనం*

**జిల్లా స్థాయి సహకార డెయిరీ ఫారాలు: పాడిపరిశ్రమ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి జిల్లాలో సహకార డెయిరీ ఫామ్‌లను ఏర్పాటు చేస్తాం.**
**సహకార ఉత్పత్తుల బ్రాండింగ్, వాల్యూ అడిషన్: పాల ఉత్పత్తిదారులు కో-ఆపరేటివ్ బ్రాండ్ క్రింద నెయ్యి, పెరుగు, మిల్క్ షేక్స్ వంటి వ్యాల్యూ బేస్డ్ పాల ఉత్పత్తులను విక్రయించడానికి వెసులుబాటు కల్పిస్తాం.**
**దేశీయ జాతులు: కేంద్ర ప్రభుత్వ రాష్ట్రీయ గోకుల్ మిషన్‌ను లబ్ధిని రాష్ట్ర రైతులకు అందిస్తూ.. దేశీయ జాతుల ఉత్పత్తికి రాయితీలు ఇస్తాం.**
**మేకల, గొర్రెల పెంపకం కోసం విశిష్ట పశువుల విధానం: పశువుల పెంపకం రైతులకు లాభదాయకమైన ధరలు లభించేలా చేస్తాం.**

**మత్స్యపరిశ్రమకు ప్రోత్సాహం:** కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతాల్లో 10 ఇన్-ల్యాండ్ ఫిషరీస్ క్లస్టర్స్‌ను అభివృద్ధి చేయడం, ప్రాసెసింగ్, మార్కెటింగ్ యూనిట్లను ఏర్పాటుచేయడం ద్వారా తెలంగాణను భారతదేశపు ఇన్-ల్యాండ్ ఫిషరీస్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం.

**పట్టుపురుగుల పెంపకానికి ప్రోత్సాహం:** రాష్ట్రంలో వార్షిక పట్టు ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు సమగ్ర పట్టుపురుగుల పెంపక ప్రోత్సాహ విధానం 'తెలంగాణ సిల్క్ సమగ్ర'ను ప్రారంభిస్తాం

**తెనెటీగల పెంపకానికి ప్రోత్సాహం:** నేషనల్ బీ-కీపింగ్ మిషన్, హనీ మిషన్ ద్వారా తేనె తయారీ శిక్షణకు సబ్సిడీలు అందజేస్తాం. వికారాబాద్, ఆదిలాబాద్, నల్లగొండల్లో హనీ కారిడార్స్ అభివృద్ధి చేస్తాం.

**మండల స్థాయిలో పశువైద్యశాలలు:** పశువైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రతి మండలంలో ఆధునిక పశువైద్యశాలనను ఏర్పాటుచేస్తాం.



## 5. నారీ శక్తి - మహిళల నేతృత్వంలో అభివృద్ధి

**కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు:** డిగ్రీ కాలేజీ లేదా ఏదైనా ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే బాలికలకు ఉచితంగా ల్యాప్ టాప్ లు అందజేస్తాం.

**స్వయం సహాయక బృందాలకు నామమాత్రపు వడ్డీకే రుణాలు:** రుణాలను సకాలంలో చెల్లిస్తున్న మహిళా స్వయం సహాయక బృందాలకు (డ్వాక్రా సంఘాల వంటివి) సాధికారత కల్పించడానికి, వారి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి పది పైసలకన్నా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తాం.

5 లక్షల బీమా ద్వారా కూడా డ్వాక్రా మహిళలకు లబ్ధి చేకూరనుంది.

**ప్రత్యేక SHG బ్రాండ్:** వివిధ వస్తువులను ఉత్పత్తి చేయడానికి, ఈ వస్తువులను ప్రత్యేక SHG బ్రాండ్ క్రింద విక్రయించడానికి మహిళా స్వయం సహాయక బృందాలకు తగిన శిక్షణ, మార్కెటింగ్ సహకారాన్ని అందిస్తాం.

**ఉజ్వల లబ్ధిదారులు:** ఉజ్వల లబ్ధిదారులకు సంవత్సరానికి నాలుగు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తాం.

**మహిళల భద్రత:** రాష్ట్రంలో మహిళా రక్షణను పెంపొందించడానికి మహిళా పోలీసు స్టేషన్లను విస్తరిస్తాం, చట్టాలను బలోపేతం చేస్తాం.

**మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు:** ఐదేళ్ల కాలానికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.

**ఆడబిడ్డ భరోసా:** ఆడపిల్లలకు బీమా కోసం ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తుంది. ఆ బాలికకు 18 ఏళ్లు నిండేసరికి లక్ష రూపాయలు, 21 ఏళ్లు పూర్తయ్యేసరికి అదనంగా మరో లక్ష రూపాయల ప్రయోజనం, మొత్తంగా రూ.2 లక్షలు పొందుతారు.

**మహిళా రైతు కార్పొరేషన్:** మహిళా రైతులకు మద్దతు, సహకారం అందించేందుకు మహిళ రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా పంట ఉత్పత్తి అయిన దగ్గర్నుంచి వినియోగించేవరకు వారి ఉత్పత్తుల విలువను పెంచేందుకు సహకారం అందిస్తాం.

**ఉమెన్ డొమెస్టిక్ వర్కర్స్ కార్పొరేషన్:** ఇళ్లలో పనిచేసే మహిళలకు (హోం మేనేజర్స్) బీమా, నైపుణ్య శిక్షణ, సామాజిక భద్రత అందించేందుకు డొమెస్టిక్ వర్కర్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తాం.

**మహిళా బడ్జెట్:** రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ ఉండాలన్న చిరకాల డిమాండ్‌ను సాకారం చేస్తాం. తద్వారా మహిళల సంక్షేమానికి కేటాయించే నిధులకు ప్రాధాన్యత పెరుగుతుంది.

**సత్వర పరిష్కారం:** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలు (అత్యాచారాలు, వేధింపులు, వరకట్న వేధఇంపులు, ఇతర తీవ్రమైన నేరాలు), వాటి పరిష్కారంలో చాలా అంతరం ఉంది. 33 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటుచేయడం ద్వారా పోక్సో (POCSO) కేసుల సత్వర పరిష్కారానికి బాటలు వేస్తాం.

**రక్షణ రంగంలో మహిళలు:** రాష్ట్రంలో మహిళా సైనిక పాఠశాలను ఏర్పాటుచేయడం ద్వారా రక్షణ శాఖలో, సాయుధ పోలీసు బలగాల్లో చేరేందుకు యువతులను ప్రోత్సహిస్తాం.



# 6. యువశక్తి - ఉద్యోగ కల్పన

## *6.1 నియామకాలు (ఉద్యోగాలు)*

**TSPSC సహా ఇతర నియామకాలు:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) తరహాలో.. TSPSC ద్వారా రాష్ట్ర రిక్రూట్‌మెంట్ పరీక్షలను సమర్థంగా, సమయానుకూలంగా నిర్వహిస్తాం. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ నుండి అపాయింట్‌మెంట్ లెటర్స్ అందజేయడం వరకు మొత్తం రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకంలో అవినీతి, అక్రమాలు, అనవసరమైన సిఫార్సులు లేకుండా పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో ఈ ప్రక్రియను పూర్తి చేస్తాం.

**కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి పథకాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం:** కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కీమ్‌ల పూర్తిస్థాయి అమలుకు కృషిచేస్తాం. వివిధ రంగాల పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, విదేశాల్లో పని చేసేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ సౌకర్యాలు కల్పిస్తాం.

**ప్రైవేట్ సెక్టార్‌తో ఇంటర్‌ఫేస్:** ఉద్యోగ నియామకాలను క్రమబద్ధీకరించడానికి రాష్ట్రవ్యాప్త నిరుద్యోగ రిజిస్ట్రీని ఏర్పాటు చేస్తాం. దీనిని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో అనుసంధానిస్తాం. తద్వారా ఉద్యోగార్థులు ప్రైవేట్ రంగం డిమాండ్, అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునేలా చూస్తాం.

**సత్వరమే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం:** అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను సాధారణ నోటిఫికేషన్‌లతో 6నెలల్లో భర్తీ చేస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని పీఎం రోజ్‌గార్ మేళా ద్వారా 6 లక్షలకు పైగా నియామకాలను చేపట్టిన విధంగా క్రమం తప్పకుండా ఖాళీలను పారదర్శకంగా భర్తీ చేస్తాం. ఉద్యోగ క్యాలెండర్‌ను రూపొందించి ఏ ప్రభుత్వ పోస్టూ 6 నెలల కన్నా ఎక్కువ కాలం ఖాళీ ఉండకుండా చూస్తాం. పదవీ విరమణలను ముందస్తుగా అంచనా వేస్తూ దానిని అనుసరించి నియామకాలు చేపడుతాం.

## 6.2 మద్యం, మాదకద్రవ్యాల బారి నుంచి తెలంగాణ యువతకు విముక్తి

**మద్యం:** బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదాయాన్ని పెంపొందించుకోవాలనే తపనతో రాష్ట్రంలో అత్యంత ఉదారమైన మద్య విధానాన్ని అవలంబిస్తోంది. దీని ఫలితంగా యువతలో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మహిళలపై గృహ హింస పెరిగింది. ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఛిద్రం అయ్యాయి. రాష్ట్రంలో మద్యం వ్యసనాలు సమస్యాత్మకంగా మారాయి.

మద్యం అధిక వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ క్రింది చర్యలు తీసుకుంటాం:

- మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్స్, బెల్టు షాపులను 100% నిర్మూలిస్తాం.
- మద్యం వినియోగం వల్ల కలిగే హానిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిగరెట్ ప్యాకెట్ పై ఉన్నటువంటి హెచ్చరికల మాదిరిగానే మద్యం బాటిళ్లపై నిర్బంధ హెచ్చరిక సందేశాలను ముద్రించేందుకు చర్యలు తీసుకుంటాం. అదనంగా ఆల్కహాల్ సుంకం విధిస్తాం.
- అన్ని మద్యం కంపెనీలు, బ్రూవరీ లైసెన్స్‌దారులు, ప్రజలకు మద్యం అనర్థాలపై సందేశం ఇవ్వడాన్ని తప్పనిసరి చేస్తాం.
- మద్యం దుకాణాల పని వేళలను నియంత్రిస్తాం
- డిస్టిలరీలు, బ్రూవరీ లైసెన్స్‌లను నియంత్రిస్తాం.
- గ్రామాల్లో మద్యం షాపుల ఏర్పాటుపై నిర్ణయం తీసుకునేందుకు ఆ గ్రామంలోని 70% మంది మహిళలు సభ్యులుగా ఉన్న బృందం నిర్ణయం తీసుకుంటుంది.

రాష్ట్ర యువతను మాదకద్రవ్యాల బారి నుండి రక్షించడానికి, తెలంగాణను మాదక ద్రవ్యాల రహితంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వ నిపుణులతో కలిసి పని చేస్తాం, వారి ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటాం.

## 6.3 క్రీడా సామర్థ్యాన్ని ప్రోత్సహించడం

**క్రీడా విధానం:** తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ -2024ను ప్రవేశపెడతాం. దీని ద్వారా గ్రామస్థాయి నుంచి క్రీడాసౌకర్యాల మెరుగుపరచడంతోపాటుగా క్రీడల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు రోడ్‌మ్యాప్‌తో ముందుకెళ్తాం

**క్రీడా ప్రాంగణాలు:** బ్యాడ్మింటన్, క్రికెట్, హాకీ, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో 5 అత్యాధునిక సదుపాయాలతో కూడిన క్రీడా ప్రాంగణాలను (స్పోర్ట్స్ కాంప్లెక్స్) నిర్మిస్తాం.

**ఒలింపిక్స్‌పై ప్రత్యేక దృష్టి:** 'తెలంగాణ ఒలింపిక్స్ గోల్డ్ క్వెస్ట్ మిషన్'ను ప్రారంభించి.. 2028 నాటికి అంతర్జాతీయ క్రీడావేదికలపై తెలంగాణ ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు కృషిచేస్తాం.



## 7. విద్యాశ్రీ: నాణ్యమైన విద్య

**మెరుగైన బడ్జెట్ కేటాయింపులు:** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు జరుపుతాం. తద్వారా విద్యారంగ మౌలిక సదుపాయాలు, సిబ్బంది జీతాలకు నిధుల కొరత లేకుండా చూస్తాం.

**జాతీయ విద్యా విధానం అమలు:** కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త జాతీయ విద్యా విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తాం. అన్ని రోల్ అవుట్ టైమ్‌లైన్‌లకు కట్టుబడి ఉంటాం.

**పాఠశాల విద్యలో నమోదు:** అన్ని జిల్లాల్లో 100% ఎన్‌రోల్మెంట్ (పాఠశాల్లో చేరేందుకు విద్యార్థుల నమోదు) ఉండేలా కృషి చేస్తాం.

**ఉన్నత విద్యలో నమోదు:** నిర్మాణాత్మక ప్రోత్సాహకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళల నమోదును ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలోని ఉన్నత విద్య గ్రాస్ ఎన్‌రోల్మెంట్ రేషియో (GIR)ను వచ్చే 5 ఏళ్లలో 36% నుండి 50%కి పెంచడానికి కృషి చేస్తాం.

**తెలంగాణలో రెగ్యులర్ విశ్వవిద్యాలయాలను గుర్తించడం:** తెలంగాణ ఉద్యమంలో విశ్వవిద్యాలయాలు పోషించిన పాత్ర, విద్యార్థుల పోరాటాలకు గుర్తింపుగా బీజేపీ అధికారంలోకి రాగానే ఉస్మానియా సహా రాష్ట్రంలోని యూనివర్సిటీల అభివృద్ధి, పరిశోధన, మౌలిక సదుపాయాల కోసంవన్-టైమ్ గ్రాంట్‌ని సృష్టిస్తాం.

**రాణి రుద్రమ మహిళా విశ్వవిద్యాలయం:** తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రస్తుతం ఎలాంటి సౌకర్యాలు, నిధులు లేకుండా కేవలం కాగితాలపైనే ఉన్న నేపథ్యంలో ఈ మహిళా యూనివర్సిటీని పటిష్టపరిచి.. అందుబాటులోకి తీసుకొచ్చేందుకు బీజేపీ కట్టుబడి ఉంది.

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులు మెరుగుపరుస్తాం. ఇందుకోసం..

- జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రతి పాఠశాలలో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి 30:1 కంటే తక్కువ ఉండేలా చూస్తాం. పెద్ద సంఖ్యలో

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి 25:1 కంటే తక్కువ ఉండేలా లక్ష్యంగా పెట్టుకుంటాం.

- నిరంతరం బోధనా పద్ధతుల నాణ్యతను పర్యవేక్షిస్తాం. ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకునేలా టీచర్లకు ఎప్పటికప్పుడు శిక్షణ అందిస్తాం.
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా సాధనాలను సులభతరం చేయడం ద్వారా స్మార్ట్ తరగతి గదులు ప్రారంభిస్తాం.
- నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించే సీబీఎస్ఈ సిలబస్‌తో సమానంగా స్టేట్ సిలబస్ ను మరింత మెరుగుపరుస్తాం, అప్‌గ్రేడ్ చేస్తాం.

**డీఎస్సీ నిర్వహణ - ఉపాధ్యాయుల నియామకాలు:** ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో ఉపాధ్యాయులుండేందుకు.. డీఎస్సీ (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ) పరీక్షను నిర్వహించి.. ఖాళీగా ఉన్న 20వేల టీచర్ల పోస్టులను భర్తీ చేస్తాం.

**నోడల్ పాఠశాలలు:** బీజేపీ అధికారంలోకి రాగానే ప్రతి మండలంలో అధునాతన వసతులతో ఒక నోడల్ పాఠశాలను ఏర్పాటు చేస్తుంది. ఈ సదుపాయాలు మండలంలోని ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటాయి. టీచర్లకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలకోసం కూడా ఈ స్కూళ్లు ఉపయోగపడతాయి.

**బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు:** బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలను కమర్షియల్ ప్రాపర్టీ టాక్స్, విద్యుత్, నీటి బిల్లుల నుంచి మినహాయించి.. డొమెస్టిక్ రేట్లనే వర్తింపజేస్తాం.

**సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధి:** 1064 తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 10 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే మౌలిక వసతుల లేమి, బీఆర్ఎస్ సర్కారు విద్యార్థి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు సంబంధించిన అనేక ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి.

బీజేపీ అధికారంలోకి రాగానే ఈ క్రింది చర్యలతో సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో వసతులను మెరుగుపరుస్తాం.

**ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణ:** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, నాణ్యమైన విద్యను అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**శుభ్రమైన మరుగుదొడ్లు:** సులభ్ కాంప్లెక్స్‌ల మోడల్‌లో.. పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు ప్రొఫెషనల్ క్లీనింగ్ ఏజెన్సీలను గుర్తించి అవుట్‌సోర్సింగ్ చేస్తాం. మెకనైజ్డ్ క్లీనింగ్ (మిషనరీ) పరికరాలు ఉపయోగించి పాఠశాల మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూస్తాం.

**దివ్యాంగులకు ప్రత్యేక విద్య:** ఇతర విద్యాపద్ధతులతో సమానంగా బ్రెయిలీ విద్యను అప్‌గ్రేడ్ చేస్తాం. సౌండ్ కార్డ్‌లు, పాడ్-కాస్ట్ ఆధారిత సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉండేలా చూస్తాం. అంధుల సౌలభ్యం కోసం బ్రెయిలీ పోస్ట్‌లు ఉండేలా చూస్తాం. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం.

**హాస్టళ్ల కోసం కేంద్ర నిధులు:** ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉపయోగించే హాస్టళ్లను అప్‌గ్రేడ్ చేస్తాం, ప్రభుత్వ సాయం మొత్తాలను పెంచుతాం. అవకాశం ఉన్న చోటల్లా హాస్టల్‌ల కోసం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన (PM-AJAY) వంటి పథకాలను సద్వినియోగపరుచుకుంటాం.

**సమయానుగుణంగా నియామకాలు:** పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థల నిర్వహణ నిర్లక్ష్యానికి గురైంది. చాలా విశ్వవిద్యాలయాల్లో సుదీర్ఘ కాలం పాటు వైస్ ఛాన్సలర్లు లేరు. పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలలో మెరుగైన పరిపాలనను నిర్ధారించడానికి స్కూల్ అడ్మినిస్ట్రేషన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ల నియామకానికి పారదర్శకమైన, కాలపరిమితితో కూడిన నియామక ప్రక్రియను రూపొందిస్తాం. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వన్ టైమ్ సెటిల్‌మెంట్:** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం నిర్లక్ష్యానికి గురవడంతో.. అనేక విద్యాసంస్థల ఆర్థిక స్థితి

ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యకు బీజేపీ ప్రభుత్వం వేగవంతంగా పరిష్కరించనుంది.

**విద్యార్థులకోసం లైబ్రరీలు:** రీడింగ్ రూమ్ సదుపాయాలు, ఉచిత హైస్పీడ్ ఇంటర్నెట్, అన్ని పోటీ పరీక్షల కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కలిగిన 100 సీఎం లైబ్రరీలను ఏర్పాటుచేస్తాం.



## 8. వైద్యశ్రీ : నాణ్యమైన వైద్యానికి విశిష్ట విధానం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజారోగ్య కేంద్రాలలో వైద్యులు, ఇతర సిబ్బంది కొరతను నివారించి, నిరంతరం ప్రజలకు సేవలు అందించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది.

డాక్టర్స్: డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా పీహెచ్‌సీ లను మెరుగుపరుస్తాం. అన్ని పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాల్లో డాక్టర్ అందుబాటులో ఉండేలా చూస్తాం.

ఔషధాలు: మరిన్ని ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలను ఏర్పాటుచేసి సబ్సిడీ ధరలకు ఔషధాలు అందుబాటులో ఉండేలా చూస్తాం. మండలానికి కనీసం ఒకటి చొప్పున రాష్ట్రంలో మరో 500 జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

ప్రధాన ఆసుపత్రుల ఆధునీకరణ: ఇన్నాళ్లుగా ప్రభుత్వాల నిరాదరణకు గురైన.. గాంధీ, ఉస్మానియా, ఫీవర్ హాస్పిటల్, నీలోఫర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఆధునీకరిస్తాం.

మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్స్: బీజేపీ అధికారంలోకి రాగానే వైద్య మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తాం. జిల్లాకో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా చూస్తాం.

కొత్త వైద్య పరిశోధన విశ్వవిద్యాలయం/కాలేజీ, ఆసుపత్రి: ఏయిమ్స్ ఆసుపత్రి తరహాలో.. ఆదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, మెదక్ ల్లో తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తాం.

కార్మికులకోసం.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 4 కొత్త ESI ఆసుపత్రులను నిర్మిస్తాం.

గిరిజన ఆరోగ్య సంరక్షణ: గిరిజన గ్రామాలకు వైద్యసేవలందించేందుకు.. దేవరకొండ (నల్గొండ), అశ్వరావుపేట (కొత్తగూడెం), పినపాక (కొత్తగూడెం), నేరేడిగొండ (ఆదిలాబాద్), ఖానాపూర్ (ఆదిలాబాద్), నారాయణ్‌ఖేడ్ (సంగారెడ్డి), ఆందోల్ (మెదక్)ల్లో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తాం.

**పీహెచ్‌సీల పెంపు:** గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాల్లో.. ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కొరతను దృష్టిలో పెట్టుకుని 100 కొత్త పీహెచ్‌సీలను ఏర్పాటుచేస్తాం

**బీమా:** అర్హత గల కుటుంబాలకు ఏడాదికి రూ.5లక్షల ఆరోగ్య బీమా ద్వారా ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే అవకాశం.

**హెల్త్ స్క్రీనింగ్:** పేదలకు ఏడాదికి ఒకసారి ఉచిత హెల్త్ చెకప్ నిర్వహిస్తాం. ఇతరులు దీనిని తక్కువ ఖర్చుతో పొందగలుగుతారు. ఇది ప్రజల ఆరోగ్య సంరక్షణ అవసరాలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించేందుకు సమగ్రమైన పౌర ఆరోగ్య ప్రొఫైల్ ఏర్పాటు చేయడానికి దోహదపడుతుంది.

**గుండెపోటు సమయంలో గోల్డెన్-అవర్‌ను సద్వినియోగపరుచుకోవడం:** తెలంగాణలో పెరుగుతున్న గుండెపోటు సమస్య పరిష్కారానికి.. పోలీసు సిబ్బంది, హోంగార్డులు, ఇతర వాలంటీర్లకు 'కార్డియో పల్మోనరీ రిససిటేషన్' (సీపీఆర్)పై శిక్షణ అందిస్తాం.

వ్యాయామశాలలు, పార్కులు వంటి బహిరంగ ప్రదేశాల్లో ఆటోమేటిక్ ఎక్స్‌టర్నల్ డీఫిబ్రిలేటర్‌ల (ఏఈడీలు) ఏర్పాటును తప్పనిసరి చేస్తాం. అక్కడ ఉండే వారికి శిక్షణ ఇస్తాం. తద్వారా వారు ఏఈడీలను వినియోగించి అవసరమైనప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వీలుపడుతుంది.

**ట్రామా సెంటర్లు:** రాష్ట్ర, జాతీయ రహదారులపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున.. బీజేపీ అధికారంలోకి వచ్చాక జాతీయ రహదారులపై ట్రామా సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తాం.

**కార్పొరేట్ ఆసుపత్రులలో పారదర్శకత:** ఎక్కువ బిల్లింగ్ చేయడంపై కార్పొరేట్ ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదుల ఆధారంగా పారదర్శకతను తీసుకొచ్చేందుకు బీజేపీ కట్టుబడి ఉంది.

**రక్తహీనతపై పోరాటం:** గర్భిణుల్లో రక్తహీనత, ఇతర వైద్య పరిస్థితులను ఎదుర్కోవడానికి న్యూట్రాస్యూటికల్స్‌ను అంగన్‌వాడీలలో ఆశా వర్కర్ల ద్వారా అందుబాటులో ఉండేలా చేస్తాం. అలాగే గర్భిణులకు ఐరన్ పుష్కలంగా ఉండే వంట

సామాగ్రిని ఉచితంగా అందజేస్తాం. దీంతోపాటుగా శాస్త్రీయ పద్ధతుల్లో.. బరువు తగ్గించే చర్యలను ప్రోత్సహిస్తాం.

**యువతుల్లో పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్/సిండ్రోమ్ (PCOD/PCOS) సమస్య కోసం:** యుక్తవయస్సులో ఉన్న బాలికలు, యువతులు PCOD/PCOS సమస్యలను ఎదుర్కొంటుండటం ఆందోళనకరమైన సమస్య. జీవనశైలి మార్పులు, బరువు తగ్గించడం, మందుల ద్వారా ఈ సమస్యను అధిగమించేందుకు బీజేపీ ప్రత్యేక దృక్పథంతో పని చేస్తుంది.

**బ్లడ్ బ్యాంకులు:** రక్త లభ్యత, రవాణా కోసం రాష్ట్రంలోని అన్ని ఏరియా ప్రభుత్వాసుపత్రుల్లో బ్లడ్ బ్యాంక్‌లు ఏర్పాటు చేస్తాం.

**టెలి-కన్సల్టేషన్:** టెలి-కౌన్సెలింగ్, టెలి-థెరపీ సహా టెలి-కన్సల్టేషన్ సేవలను విస్తృతపర్చడం.. తద్వారా ప్రజలు ఒక్క ఫోన్ కాల్‌తో నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా చేస్తాం. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ, వైద్య అవసరాలను అందించడానికి టెలి మెడిసిన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.

**మొబైల్ మెడికల్ యూనిట్స్:** గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలందించేందుకు 50 గిరిజన ఆరోగ్య మిత్ర మొబైల్ మెడికల్ యూనిట్లను ప్రారంభిస్తాం



## 9. సంపూర్ణాభివృద్ధి - వికేంద్రీకరణ

బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణకు అడ్వాంటేజ్‌గా ఉన్నటువంటి ఫార్మా, మెడికల్ సర్వీసెస్, టెక్స్‌టైల్స్, డిఫెన్స్ ఉత్పత్తులు, తయారీ రంగం వంటి వాటిని ఉపయోగించుకొని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాం. ఇందుకు సమగ్రమైన, పరివర్తనాత్మకమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందిస్తాం.

### 9.1 పరిశ్రమలు

హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ (HNIC), హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (HBIC), హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ (HWIC) వంటి నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్‌లపై దృష్టి సారిస్తూ మిషన్ మోడ్‌లో వేగంగా అభివృద్ధి చేస్తాం.

నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కొత్తగా హైదరాబాద్-విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం.

**పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని ప్రోత్సహించడం:** వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించడానికి ఫేస్‌లెస్ & ప్రెజెన్స్‌లెస్ (పారిశ్రామికవేత్తలు భౌతికంగా హాజరుకావాల్సిన అవసరం లేకుండా) డిజిటల్ సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు, లైసెన్స్‌లు, తనిఖీలను సరళీకృతం చేస్తాం. దీనివల్ల యువతకు ప్రోత్సాహం లభించడంతో పాటుగా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

**ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (PLI):** తెలంగాణలోని కంపెనీలు, తయారీ యూనిట్లకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్స్) అందించేందుకు మ్యాచింగ్ కంట్రిబ్యూటరీ పథకాన్ని రూపొందిస్తాం.

**గ్లోబల్ తెలంగాణ సమ్మిట్:** మరిన్ని ఉద్యోగాల కల్పనకు, కొత్త పెట్టుబడులను ఆహ్వానించేందుకు, తెలంగాణలో అనేక కంపెనీలు ఏర్పాటయ్యేలా చూసేందుకు ప్రతి సంవత్సరం గ్లోబల్ తెలంగాణ సమ్మిట్ నిర్వహిస్తాం.

**సేవల ఎగుమతులలో లీడర్:** బీజేపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో తెలంగాణను సేవల రంగం (సర్వీస్ సెక్టార్)తో పాటు ఐటీ, సేవలు, మెడికల్ టూరిజంలో అత్యుత్తమ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేస్తాం.

**నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ: బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని పునరుద్ధరించడంతో పాటు బయో ఇంధనాలపై జాతీయ విధానానికి అనుగుణంగా బయో ఇథనాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తాం.**

**వివిధ రంగాలపై ప్రత్యేక దృష్టి: ప్రధానంగా 6 రంగాలపై దృష్టి పెడతాం (పారిశ్రామిక రంగం నుండి 3 మరియు సేవా రంగం నుండి 3). అవి:**

- **వస్త్ర పరిశ్రమ (టెక్స్‌టైల్స్&గార్మెంట్స్ ఇండస్ట్రీ)**
- **ఫార్మాస్యూటికల్ పరిశ్రమ**
- **గ్రీన్ ఎనర్జీ**
- **టూరిజం & హాస్పిటాలిటీ సేవలు**
- **మెడికల్ టూరిజం**
- **ఐటీ సేవలు**

**వస్త్ర పరిశ్రమ: పీఎం- మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటును వేగవంతం చేయడం ద్వారా ఈ రంగానికి ప్రోత్సాహం అందిస్తాం.**

**పోచంపల్లి, గద్వాల్, నారాయణ్ పేట్, ఆసిఫాబాద్‌ల్లో 4 కొత్త టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటుచేస్తాం.**

**చిప్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్: భారత ప్రభుత్వం చేపట్టిన సెమికాన్ ఇండియా కార్యక్రమానికి అనుగుణంగా చిప్ తయారీ యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం. ప్రపంచవ్యాప్తంగా బాగా డిమాండ్ ఉన్న 180nm చిప్స్ తయారీపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.**

## 9.2 మౌలిక సదుపాయాల అభివృద్ధి - తెలంగాణలో హీరా (HIRA) మోడల్

**రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు బీజేపీ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుంది. తెలంగాణలో హైవే, ఇన్ఫోవే, రైల్వే, ఎయిర్‌వే పై దృష్టి సారించే హీరా (HIRA) మోడల్‌ను అమలు చేస్తాం.**

**పెండింగ్‌లో ఉన్న రోడ్డు, రైలు ప్రాజెక్టులను వేగవంతం చేయడం: తెలంగాణలో 4,000 కిలోమీటర్ల రోడ్లు, 1,300 కిలోమీటర్ల రైల్వే లైన్లను త్వరితగతిన**

**నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులలో పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర వాటా, భూ సేకరణలను మిషన్-మోడ్‌లో పూర్తి చేస్తాం.**

**రీజనల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టులు: రీజనల్ రింగు రోడ్డు, ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేసి మౌలిక సదుపాయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఇస్తున్న ప్రాధాన్యతకు మరింత మద్దతునిస్తాం.**

**పెండింగ్‌లో ఉన్న మెట్రో-రైలు ప్రాజెక్టు: బీజేపీ అధికారంలోకి రాగానే.. రాజకీయ ఒత్తిడుల కారణంగా.. పెండింగ్‌లో ఉన్న పాతబస్తీ మెట్రో ప్రాజెక్టును వేగవంతం చేస్తాం.**

**తెలంగాణలో ఉడాన్ విమానాశ్రయాలు: కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి ఉడాన్ పథకానికి మద్దతు ఇస్తాం. తద్వారా మామనూరు (వరంగల్), ఆదిలాబాద్, జక్రాన్‌పల్లి (నిజామాబాద్) విమానాశ్రయాలను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చేస్తాం.**

**గ్రామీణ రోడ్లు: మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ పక్కా రోడ్లను నిర్మించే సమగ్ర రహదారుల అభివృద్ధి ప్రణాళికను ఆవిష్కరిస్తాం.**

**డ్రైపోర్టులు: ప్రధానమంత్రి గతిశక్తి కార్యక్రమ లబ్ధిని సద్వినియోగం చేసుకుంటూ.. పబ్లిక్-ప్రైవేట్-పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో.. మల్టిమోడల్ లాజిస్టిక్స్ పార్క్ కలిగిన డ్రైపోర్టు ను అభివృద్ధి చేస్తాం.**

**సుస్థిరమైన నిర్మాణం: వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్, ఇతర వ్యర్థ పదార్థాల నుండి రోడ్లను నిర్మించడానికి ఒక ప్రణాళికను రూపొందిస్తాం.**

## 9.3 విద్యుత్ రంగం -

***తెలంగాణ అభివృద్ధికి హరిత తెలంగాణ, స్వచ్ఛ తెలంగాణ శక్తి***

**తెలంగాణ విద్యుత్ బిల్లులు తగ్గింపు: ఇంధన సామర్థ్య పరికరాలు, డిమాండ్ రెస్పాన్స్ ప్రోగ్రామ్‌ల ద్వారా తెలంగాణ వినియోగదారులను స్మార్ట్ వినియోగదారులుగా మార్చుతాం. విద్యుత్ రంగం డిజిటల్ విప్లవంలో విద్యుత్**

వినియోగదారుల భాగస్వామ్యాన్ని పెంచుతాం. ఇంధన పొదుపు ప్రోత్సహించేందుకు భారీ తగ్గింపు ధరలతో ప్రతి రేషన్ కార్డ్ హోల్డర్‌కు LED బల్బులు, BLDCఫ్యాన్‌లను పంపిణీ చేస్తాం.

**విద్యుత్ రంగం ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం:** భారతదేశంలోని 51 డిస్కమ్‌లలో తెలంగాణ డిస్కమ్‌లు 43 మరియు 47 స్థానాల్లో ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక బీజేపీ ఈ క్రింది వాటిని చేపడుతుంది.

బీజేపీ అధికారంలోకి రాగానే.. రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక స్థితిని మెరుగుపరిచే చర్యలు చేపడుతుంది.

**గ్రీన్ ఎనర్జీకి మారే ప్రక్రియ:** బీజేపీ గెలిచాక మరింత స్థిరమైన ఇంధన ఆపరేటింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను నిర్ధారించడానికి ఈ క్రింది వాటిని చేపడుతుంది.

- తెలంగాణలో ప్రస్తుతం ఉన్న సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 5వేల మెగావాట్ల నుండి 10వేల మెగావాట్లకు పెంచడం ద్వారా మరింత హరిత విద్యుత్ (గ్రీన్ ఎనర్జీ) ఉత్పత్తిని ప్రారంభిస్తాం.
- బంజరు భూముల్లో సోలార్ ప్యానెళ్లను అమర్చి సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తాం.
- కేంద్ర ప్రభుత్వం అందించే 30% సబ్సిడీతో ఇళ్లకు సౌర విద్యుత్ పథకం అమలు చేస్తాం.
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీ, పంచాయతీ కార్యాలయాల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను అమర్చుతాం.
- గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రోత్సాహకాలను ఉపయోగించుకుంటాం.

**ఎలక్ట్రిక్ వెహికల్ ఎకోసిస్టమ్:** బీజేపీ అధికారంలోకి రాగానే మరిన్ని ఎలక్ట్రిక్ వాహనాలను (2-వీలర్, 3-వీలర్ మరియు 4-వీలర్స్) గ్రిడ్‌లోకి తీసుకువస్తుంది. కన్స్యూమర్లను స్మార్ట్ వినియోగదారులుగా మారుస్తుంది. వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుంది.

- ఈవీ ఛార్జింగ్ వసతులు ఏర్పాటుచేసుకునేలా.. అపార్ట్‌మెంట్ కాంప్లెక్సులు, గేటెడ్ కమ్యూనిటీలు, వాణిజ్య ఆస్తులకు ప్రోత్సాహకాలు ఇస్తాం.

- ఆమోద ప్రక్రియలో భాగంగా కొత్త బిల్డింగ్ ప్లాన్‌లలో ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాల ఏర్పాటును ఏకీకృతం చేస్తాం.
- స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి లాస్ట్-మైల్ డెలివరీ ఎకోసిస్టమ్‌లో గ్రీన్ డెలివరీని తప్పనిసరి చేస్తాం.

**రైతులే.. విద్యుత్ ఉత్పత్తిదారులు, వ్యాపారులు:** రైతులు, సహకార సంఘాలు, FPOలు 500 కిలోవాట్ల నుండి 2 మెగావాట్ల సామర్థ్యమున్న సౌరశక్తి ఆధారిత విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 'పీఎం-కుసుమ్' పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం టాప్-అప్ సబ్సిడీతో దీన్ని మరింత ప్రోత్సహిస్తుంది.

రాష్ట్ర సబ్సిడీ వాటాను 30% నుండి 50%కి పెంచడం ద్వారా సోలార్ వ్యవసాయ పంపులను ఏర్పాటు చేసుకునేందుకు రైతులు ముందుకు వస్తారు.

**వర్చువల్ పవర్ ప్లాంట్లు, స్మార్ట్ మీటరింగ్:** గృహాలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, విక్రయించడానికి, వారి వినియోగాన్ని భర్తీ చేయడానికి, వారి విద్యుత్ బిల్లులను తగ్గించడానికి వర్చువల్ పవర్ ప్లాంట్ వంటి విధానాలను ప్రవేశపెడ్తాం.

## 9.4 పర్యావరణం

**ఇసుక మైనింగ్ విధానం:** ప్రభుత్వ ప్రాజెక్టుల ముసుగులో ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై, అక్రమ ఇసుక తవ్వకాలకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. నదుల గర్భాల కోతను నిరోధించడానికి కొత్త ఇసుక మైనింగ్ విధానాన్ని తీసుకువస్తాం..

**అక్రమ మైనింగ్:** బీజేపీ అధికారంలోకి వచ్చాక సుస్థిరమైన మైనింగ్ విధానాన్ని రూపొందిస్తాం. బ్లాక్ గ్రానైట్, ఇతర అక్రమ మైనింగ్‌లను అరికడుతాం.

## 9.5 నీళ్లు : సాగునీరు, తాగునీరు

**నీటి ట్రిబ్యునల్:** అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం (ISRWD) సెక్షన్-3 కింద కేంద్ర ప్రభుత్వం KWDT-IIకు అదనపు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ సూచించిన నేపథ్యంలో కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని

ప్రయత్నాలు చేస్తాం. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా దక్కేలా KWDT-II ముందు న్యాయబద్ధంగా తెలంగాణ వాదనను వినిపించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

**కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ భద్రత:** కాళేశ్వరం ప్రాజెక్టులో (మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు) సాంకేతిక లోపాలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (NDSA) నివేదిక నేపథ్యంలో మొత్తం ప్రాజెక్టును సమగ్రంగా సమీక్షిస్తాం. ఇందుకోసం కేంద్ర జలవనరుల సంఘం (CWC)తో సంప్రదింపులు చేపడతాం. రాష్ట్ర ఖజానాపై తక్కువ ఆర్థిక భారంతో రైతులకు, రాష్ట్ర ప్రజలకు వీలైనంత ఎక్కువ ప్రయోజనాన్ని అందించడానికి ప్రాజెక్ట్‌ను పునరుద్ధరిస్తాం.

**గోదావరి నది జలాల సమర్థ వినియోగం:** స్టెప్&ల్యాడర్ విధానంతో గోదావరి నదిపై వరుస డ్యామ్‌లు/బ్యారేజీలను నిర్మించి నదిని రిజర్వాయర్‌గా మార్చి, గోదావరి జలాలను సద్వినియోగ పరుచుకుంటాం. తెలంగాణలో గోదావరి మీదుగా జల రవాణా కోసం కృషి చేస్తాం.

**పెండింగ్ ప్రాజెక్టులు & కొత్త ప్రాజెక్టులు:** కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ (ఈ ప్రాజెక్టుల కింద అసంపూర్తిగా ఉన్న 'కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్'తో సహా) పూర్తి చేస్తాం. కరువు పీడిత దక్షిణ తెలంగాణకు ట్రిబ్యునల్ సూచించిన అదనపు నీటిని సక్రమంగా ఉపయోగించుకునేందుకు కృష్ణా నదిపై కొత్త ప్రాజెక్టులను కూడా నిర్మిస్తాం.

**నదుల అనుసంధానం:** జాతీయ ప్రణాళిక ప్రకారం మానేరు, సాలి వాగు, ఆకేరు, మున్నేరు, పాలేరు, మూసీ తదితర ఉపనదులను ఇచ్చంపల్లి (గోదావరిపై) నుంచి నాగార్జున సాగర్ (కృష్ణాపై) వరకు ప్రధాన లింక్ కెనాల్‌తో అనుసంధానం చేస్తాం.

**భూగర్భ జలాల పరిరక్షణ:** భూగర్భ జలాలను పెంచేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తాం. ఉపరితల జలాలు, భూగర్భజలాలు రెండింటినీ పరిగణనలోకి తీసుకొని గ్రామం, మండలం, జిల్లా స్థాయిల్లో సాగునీటి, తాగునీటి భద్రతా ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాల స్థాయిలు

సమగ్రంగా పెరిగేలా శాస్త్రీయమైన 'రిడ్జ్ టు వ్యాలీ' విధానంతో నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్ ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేస్తాం.

**హైదరాబాద్ పర్యావరణ అనుకూల అభివృద్ధి:** మూసీనదిలో కలిసే కాలుష్య కారకాలకు అడ్డుకట్ట వేస్తూ.. మూసీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అవసరమైన వాతావరణాన్ని నిర్మిస్తాం. తద్వారా హైదరాబాద్ పర్యావరణ అనుకూలమైన అభివృద్ధికి భరోసా కల్పిస్తాం. ఈ నదిపై ఆధారపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజాన్ని కల్పిస్తాం. హైదరాబాద్ చుట్టుపక్కల కుచించుకుపోతున్న చెరువులు, సరస్సులు, నదీజలాల పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళికను అమలు చేస్తాం. నగరానికి శాపంగా మారిన పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేస్తాం.

నగరంలో ఆక్రమణలకు గురవుతున్న చెరువులను, కాల్వలను కాపాడేందుకు సమగ్ర విధానాన్ని తీసుకొస్తాం. దీంతోపాటుగా వర్షపు నీరు ఒకచోట ఆగకుండా ప్రత్యేకమైన చర్యలు చేపడతాం.

**అందరికీ తాగునీరు అందుబాటులోకి:** రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా 'హర్ ఘర్ జల్ మిషన్'ను అభివృద్ధి చేస్తాం.

**మిషన్ భగీరథ వ్యవస్థలకు మరమ్మతులు:** మిషన్ భగీరథలో నాసిరకం నిర్మాణం వల్ల తరచూ పైపులైన్లు పాడైపోయి తాగునీటి సరఫరాలో లీకేజీలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పైప్‌లైన్ల మరమ్మతును ప్రాధాన్యతాంశంగా చేపడతాం.

**9.6 జీహెచ్ఎంసీ, మున్సిపల్ కార్పొరేషన్లు**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న.. పారిశుధ్యం, ముంపు, రోడ్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ తదితర సమస్యలకు పరిష్కారంపై సమగ్ర విధానాన్ని తీసుకొస్తాం.

**హైదరాబాద్ సర్వతోముఖాభివృద్ధి:** అన్ని కాలాల్లో మనగలిగే నాణ్యమైనరోడ్లు, మురుగునీటి, డ్రైనేజీ లైన్ల నిర్మాణం చేపడతాం. నగరం అంతటా సమగ్రాభివృద్ధి చేస్తూ.. హైదరాబాద్‌ను నిజమైన విశ్వనగరంగా మార్చడానికి కృషి చేస్తాం.

**నీరు నిల్వ అయ్యే కాలనీలను గుర్తించడం, తక్షణ ఉపశమన చర్యలు:** గత రికార్డుల ఆధారంగా వరదలు, నీరు నిల్వ ఉండేకాలనీలను గుర్తించి, సరైన డ్రైనేజీలు, కరకట్టలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

**కాలువల నిర్వహణ:** మాన్యువల్ స్కావెంజింగ్‌ను నివారించడానికి సీసీటీవీ డ్రైన్ సర్వేలు, జెట్ వాక్యూమింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాలాలు, కాలువల్లోని వ్యర్థాలు, మట్టిని తొలగిస్తాం.

**ఆస్తి పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం:** ఆస్తి పన్ను వ్యవస్థను సరళీకృతం చేస్తాం, తద్వారా ఆస్తి పన్ను సులభంగా చెల్లించవచ్చు. పెండింగ్ బకాయిలను తిరిగి పొందడం ద్వారా జీహెచ్ఎంసీ ఆర్థికంగా బలోపేతం అవుతుంది.

**సమగ్ర భవన నిర్మాణ విధానం:** ఎలక్ట్రానిక్ వెహికల్ ఛార్జింగ్, సోలార్ ప్యానెల్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సహా భవనాల నిర్మాణానికి అనుమతులు, లైసెన్సులు పొందడానికి రాష్ట్రంలో సింగిల్ విండో విధానం తీసుకువస్తాం.


**సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్:** రోజుకు 7,000 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సైతం ప్రాసెస్ చేయలేక 614 MSL వద్దనున్న జవహర్‌నగర్ ట్రాష్‌ను డంప్ చేయడంలో పురపాలక సంస్థ అసమర్థత మనకు అర్థమవుతుంది. దీన్ని ఎదుర్కోవడానికి ఈ క్రింది అంశాలతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్‌లు రాష్ట్రంలో అమలు చేస్తాం:

- వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే చోటే వాటిని వేరు చేయడం
- ఇంటింటి నుంచి చెత్త సేకరణ
- రీసైకిల్, రీయూజ్‌కు ప్రణాళికలు
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్
- వ్యర్థాలను వికేంద్రీకరించడం

**మురుగునీటి శుద్ధి కేంద్రాలు:** వ్యర్థాలను 100% శుద్ధి చేయడానికి, నీటి వనరులు కలుషితం కాకుండా నిరోధించడానికి అన్ని నగరాల్లోని మునిసిపల్ కార్పొరేషన్లలో మురుగునీటి శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేస్తాం.

**సరసమైన ధరలకే విశ్వసనీయమైన పట్టణ రవాణా:** అందరికీ సరసమైన ప్రయాణాన్ని అందించడానికి, ట్రాఫిక్, వాహన రద్దీ తగ్గడానికి, అదే సమయంలో ఈ

సేవలు సక్రమంగా, విశ్వసనీయంగా ఉండేలా ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ టికెట్ ఛార్జీలను హేతుబద్ధీకరిస్తాం.



## 10. వారసత్వం, సంస్కృతి, చరిత్ర పరిరక్షణ

### *10.1 తెలంగాణ చరిత్రపై వాస్తవ కథనాలకు ప్రాచుర్యం కల్పించడం*

**కుతుబ్ షాహీ పాలనలో, ఆ తర్వాత నిజాం పాలనలోనూ తెలంగాణ సంస్కృతి, గుర్తింపు, ఇక్కడి తెలుగు భాష తీవ్రమైన వివక్షకు గురయ్యాయి. సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయిస్తే, బీఆర్ఎస్, మజ్లిస్ నేతృత్వంలోని ఇక్కడి ప్రభుత్వం 'సమైక్య దినోత్సవం' పేరిట తెలంగాణ విమోచన ప్రాముఖ్యతను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నది.**

**దేశంలోని ఇతర సంస్థానాలు విలీనమైన తరహాలోనే హైదరాబాద్ సంస్థానం విలీనమైనట్టు ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని చిత్రీకరించారు. వాస్తవానికి హైదరాబాద్ సంస్థానం విముక్తిలో సర్దార్ పటేల్ ఎంతో కృషి చేశారు. సాయుధ బలగాలను సైతం రంగంలోకి దించారు.**

**ఇది తెలంగాణ విమోచనం కోసం అలుపెరగని పోరాటం చేసిన అమరవీరుల పరాక్రమాలను, ధైర్య సాహసాలను, త్యాగాలను తక్కువ చేసి చూపించడమే. తెలంగాణ విముక్తి కోసం సర్దార్ పటేల్ కృషిని కూడా తక్కువ చేయడమే.**

**హైదరాబాద్ విమోచన దినోత్సవ స్మారకం, మ్యూజియం: బీజేపీ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సంస్థాన విమోచన సమయంలో నాటితరం చేసిన పోరాటాలకు, త్యాగాలకు తగిన గుర్తింపు లభించేలా స్మారక చిహ్నం, మ్యూజియం నిర్మిస్తామని హామీ ఇస్తున్నాం.**

**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా, అధికారికంగా నిర్వహించుకోవడం: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా, ఘనంగా నిర్వహిస్తాం. స్థానిక కళలు, సంస్కృతి, సాంప్రదాయాలకు చోటు కల్పిస్తూ జిల్లావ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తాం. నాటి సమర యోధుల త్యాగాలు, పోరాటాలను మననం చేసుకుంటూ, వాటిపై యువతకు మరింత అవగాహన కలిగేలా, ప్రేరణనిచ్చేలా ఈ వేడుకలు నిర్వహిస్తాం.**

**మహనీయుల సంస్మరణ:** నిజాంను ఎదిరించి, రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్, రాంజీ గోండ్, కొమురం భీమ్, వందేమాతరం రామచంద్రరావు, స్వామి రామానంద తీర్థ, దొడ్డి కొమురయ్య, కృష్ణస్వామి ముదిరాజ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, షోయబుల్లాఖాన్ వంటి అనేక మంది మహనీయులను చిరస్మరణీయులుగా గౌరవించుకుంటూ.. వారి త్యాగాలకు, పోరాటాలకు విస్తృత ప్రచారం కల్పిస్తాం.

**రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం:** ప్రధానమంత్రి ఆగస్టు 14వ తేదీన 'విభజన విషాద సంస్మరణ దినా'న్ని జరుపుకోవాలని సూచించినట్లుగానే.. ఆగస్టు 27న బైరాన్‌పల్లి, పరకాల మారణకాండకు గుర్తుగా 'రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం'గా ప్రకటిస్తాం. తెలంగాణలోని ప్రతి మండలంలో రజాకార్ల అకృత్యాల స్మారక చిహ్నాలను నిర్మిస్తాం.

తెలంగాణ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలోనూ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వారిని స్మరించుకునేలా స్మారకాలను నిర్మిస్తాం.

**10.2 తెలంగాణ వారసత్వం, సంస్కృతి పునరుద్ధరణ, పర్యాటకాభివృద్ధి**

వైవిధ్యభరితమైన తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తాం. మనల్ని ఏకతాటిపైకి చేర్చిన మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను బలోపేతం చేస్తాం. ఇందుకోసం ఈ క్రింది చర్యలు చేపడుతాం.

**ఆలయ సౌకర్యాల పునరుద్ధరణ:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలను పునరుద్ధరిస్తాం.

భద్రాచలంలో భక్తుల సౌకర్యార్థం 'శ్రీరామభద్ర కారిడార్' అభివృద్ధి చేస్తాం.

కొమురవెల్లి మల్లన్న ఆలయం, దేవరకద్ర లోని కురుమూర్తి ఆలయం, కొలనుపాక లోని ఆదిజాంబవ మఠం, నారాయణపేట్ లోని మాతా మాణికేశ్వరి ఆలయం, గంగాపురంలోని చెన్నకేశవ స్వామి ఆలయం.. మొదలైన గుడులను పునరుద్ధరిస్తాం.

**థీమ్ బేస్డ్ టూరిజం:** స్వదేశ్ దర్శన్ పథకం లాగే.. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా థిమాటిక్ టూరిజంను ప్రోత్సహిస్తాం

- **ఫోర్ట్ సర్క్యూట్:** వరంగల్ కోట, రాచకొండ కోట, గోల్కొండ కోట, నిజామాబాద్ కోట, దోమకొండ కోట.
- **ఇకో టూరిజం సర్క్యూట్:** తెలంగాణ తూర్పు ప్రాంతంలో ఉన్న.. కవ్వాల్, భూపాలపల్లి, ఆమ్రాబాద్ అభయారణ్యాలను కలుపుతూ ఇకో-టూరిజం సర్క్యూట్ అభివృద్ధి.
- **నదీ పరివాహ ప్రాంతాల సర్క్యూట్:** గోదావరి, కృష్ణానదీ పరివాహ ప్రాంతాల, భారీ నీటిపారుదల ప్రాజెక్టులను కలుపుతూ పర్యాటక సర్క్యూట్.

**మైస్ టూరిజం:** రాష్ట్రంలో MICE (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్ & ఎగ్జిబిషన్స్) టూరిజాన్ని ప్రోత్సహించేందుకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్‌ల్లో ఆధునిక వసతులతో కాకతీయ కన్వెన్షన్ సెంటర్లను నిర్మిస్తాం.

**అర్చకుల వేతనాలు:** ప్రస్తుతం తెలంగాణవ్యాప్తంగా ధూప,దీప నైవేద్య పథకం సుమారు 7,000 ఆలయాల్లో మాత్రమే అమలవుతోంది. ఇక్కడ అర్చకులకు రూ.10,000 వేతనం ఇస్తున్నారు, రోజువారీ పూజల కోసం నిధులు అందిస్తున్నారు. దీనిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాలకూ వర్తింపజేస్తాం.

**తెలంగాణ సాంస్కృతిక మహోత్సవాలు:** కాకతీయుల సాంస్కృతిక వైభవానికి విస్తృత ప్రచారం కల్పించేలా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కాకతీయ ఉత్సవాలు నిర్వహిస్తాం. పేరిణి నాట్యం, బుర్రకథ, ఒగ్గు కథ మొదలైన వాటిని ప్రోత్సహించడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం.

**4 పర్ఫామింగ్ ఆర్ట్స్ సెంటర్లు:** రంగస్థలం, నృత్యం, సంగీతం, జానపద కళలను ప్రోత్సహించేందుకు వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ నగరాల్లో 4 నటరాజ రామకృష్ణ సెంటర్స్ ఫర్ పర్ఫామింగ్ ఆర్ట్స్ సెంటర్లను ఏర్పాటుచేస్తాం.

**తెలంగాణ జానపదం:** తెలంగాణ జానపదాలు, స్థానిక సంప్రదాయాలను ప్రోత్సహించడానికి ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తాం. యువత, కొత్త తరం ఆదరించేలా వీటిని ఆధునిక సాంకేతికతలతో అనుసంధానిస్తాం.

**జానపద కళాకారులకు పింఛన్లు:** యక్షగానం, పేరిణి శివతాండవం, ఒగ్గు కథ, డప్పు తదితర కళాకారులకు మాత్రమే పరిమితం కాకుండా వివిధ సాంప్రదాయ కళాకారులు, జానపద కళాకారులకు పింఛన్లు ఇస్తాం. వారిని ప్రోత్సాహిస్తాం.

**10.3 జాతీయ స్థాయికి సమ్మక్క-సారక్క జాతరలను**

సమ్మక్క, సారక్కలు.. తెలంగాణ గిరిజన సమూహాలను రక్షించేందుకు అవతరించిన ఆది పరాశక్తులనే విశ్వాసం ప్రజల్లో ఉంది. వీరి స్మారకార్థం తెలంగాణ ములుగు జిల్లా మేడారంలో రెండేళ్లకోసారి సమ్మక్క - సారక్క జాతర పెద్దఎత్తున జరుగుతుంది. తెలంగాణ సమాజం వారిని ఆరాధ్య దేవతలుగా కొలుస్తుంది. సమ్మక్క-సారక్క కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో ప్రతి హిందువుకూ భక్తి భావాన్ని ప్రేరేపిస్తుంది.

భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సమ్మక్క, సారక్క ఆలయ కాంప్లెక్సును పునర్నిర్మిస్తాం.


**10.4 గోవధపై కఠిన చర్యలు**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం రాష్ట్రంలో గోహత్యపై సంపూర్ణ నిషేధం అమలు చేస్తాం. ఇందుకోసం ఈ క్రింది కార్యకలాపాలు చేపడుతాం:

- గోశాలలు, ఎద్దుల పెంపకందారులు, దేశీ ఆవు పాడి పరిశ్రమలను ప్రోత్సాహిస్తాం.
- ఆసక్తి ఉన్న రైతులకు ఆరోగ్యకరమైన పాలిచ్చే దేశీ ఆవును ఉచితంగా అందిస్తాం.
- స్థానిక గోశాలలతో అనుసంధానమై ఆవులను పెంచుకోవాలనుకునే రైతుకు పాలిచ్చే ఆరోగ్యకరమైన ఆవును అందిస్తాం.
- పశువుల సంరక్షణ కోసం అవసరమైన ప్రదేశాలలో గోశాలతో సహా ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.
- గోహత్య విషయంలో.. నేరం రుజువైతే నేరస్థులకు 3 సంవత్సరాలకు తక్కువ కాకుండా 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఒక పశువుకు రూ.50వేల చొప్పున

రూ.5లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధిస్తాం. (కర్ణాటక చట్టం ప్రకారంగా)





# తెలంగాణలో బిజెపి జెండా

## సకల జనులకు అండ



**భారతీయ జనతా పార్టీ – తెలంగాణ**